# శ్రీ గురు చరిత్ర

## పారాయణ గ్రంథం



శ్రీ గురు చరిత్ర

కూర్పు : కె. శ్రీమన్నారాయణ

ధర : 126/-

పేజ్ మేకింగ్ :
విజయవాడ
సరస్వతి గ్రాఫిక్స్
ఏప్రియల్-2016

ప్రింటింగ్ :
చైతన్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ

ముఖచిత్రం :
రమణ

పబ్లిషర్స్ :
సరస్వతి పబ్లికేషన్
అరండల్ పేట,
విజయవాడ - 2

SRI GURU CHARITHRA

K. Srimannarayana

# గ్రంథం ఉండాల్సిన ప్రదేశాలు

ప్రతి గృహమునందూ.

భక్తుల వద్దా.

పూజాసామాగ్రి దుకాణాల్లోనూ.

ప్రతి గ్రంథాలయంలోనూ.

ఈ గ్రంథం మీ వద్ద ఉంటే మీ పెద్దవారు మీ పక్కనున్నట్లే. అనేక వందల సందేహాలకి, నిగూఢ మైన రహస్యాలను సహితం తెలియ చెప్పే సత్ గ్రంథం.

మీ ఆత్మీయులకీ, మీ ఎదుగుదలకీ, ఊతం ఇచ్చిన వారికీ, మీకు అత్యంత ఇష్టమైనవారికీ ఇచ్చి ఆశీర్వా దాన్ని పొందండి.

వివాహ, గృహప్రవేశ, షష్ఠిపూర్తి, వ్రత, హోమాల్లో పంచుకునేవారికి శుభవార్త. వారి రంగుల ఫోటోలతో తొలి పేజీలో శుభకార్య వివరాలను ముద్రించి తక్కువధరకు సకాలంలో అందించగలవారం. కావల్సిన కాపీలు ఎన్నో ఈక్రింద నెంబర్‌కు కాల్ చేయండి. 10 కాపీలు కావల్సిన వారికి కూడాకొరియర్ చేయగలవారము.7093578244 (mydhilivenkateswararao@gmail.com)

ఈ పుస్తకం కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది. అయినా పొరపాట్లు దొర్లి ఉండవచ్చును. మాకు తెలిపిన మలిముద్రణలో సవరించగలము.

## శ్రీ దత్తావతార పంచకం

మనదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన కాలం 1850 – 1951లో శ్రీ వాసుదేవానంద సరస్వతిస్వామి అవతరించారు. అంతేకాక ఆ కాలంలోనే విశ్వ సద్గురువు దత్తాత్రేయస్వామి అయిదు రూపాలలో కూడా అవతరించారు.

ఆ అయిదు దత్తావతారాలు శ్రీ శిరిడీ సాయిబాబా, శ్రీ అక్కల్కోట స్వామి, ధునీవాలా దాదా, తాజుద్దీన్ బాబా, గజానన్ మహారాజ్. ఈ విషయాన్ని శ్రీ శిరిడీ సాయిబాబా ఒక భక్తునితో వివరంగా తెలియజేశారు. అంతేకాదు సద్గురువు దర్శనంకోసం శ్రీ గురుచరిత్ర పారాయణం గావించే భక్తులకు దత్తాత్రేయస్వామి స్వయంగా తెలిపారు.

శ్రీ వాసుదేవానంద సరస్వతుల వారు వీరిలో ముగ్గుర్ని దర్శించుకున్నారు. ఒకనాడు ఒక భక్తుడు శ్రీ వాసుదేవానంద స్వాముల ఆధ్వర్యంలో ఒక యజ్ఞాన్ని చేయడానికి పూనుకున్నాడు. అప్పుడు ఆయన "నాయనా! సాక్షాత్తు దత్తావతారమైన శ్రీ అక్కల్కోట స్వామి దివ్యసన్నిధిలో ఈ యజ్ఞాన్ని నిర్వహించడం ఎంతో శ్రేయస్కరం. లేదంటే వారి అనుమతితో ఇక్కడ జరిపించవచ్చు" అని అన్నారు.

అలాగే ఒకనాడు ఆయన శ్రీ అక్కల్కోటస్వామిని దర్శించుకున్నారు. ఆ విధంగానే శ్రీ గజానన్ మహారాజ్‌లను కూడా దర్శించుకున్నారు. ఈ రకంగా శ్రీ దత్తాత్రేయస్వామి అయిదురూపాలుగా అవతరించి మనల్నందరినీ కాపాడుతున్నారు. కాబట్టి శ్రీ గురుచరిత్రను ఎవరు భక్తి ప్రపత్తులతో ప్రతిరోజూ పారాయణ చేస్తారో వారికి శ్రీ దత్తాత్రేయస్వామి, శ్రీ సాయిబాబా వార్ల దివ్య కటాక్షం దొరుకుతుంది.

# శ్రీ దత్తప్రదక్షిణం

ఏనాటినుండో అనేకమంది మహర్షులు ఆచరిస్తున్న ప్రదక్షిణ విధానం ఇలా ఉంది :

వేకువజామునే నిద్రనుండి లేచి, స్నానసంధ్యలు పూర్తి చేసుకుని 'అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాన్ గతోపివాః యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః' అనే శ్లోకాన్ని రాగయుక్తంగా చదివి, ఒక చెక్కపీటను శుభ్రంగా కడిగి, దానిమీద ముగ్గులు వేసి ఆ పీటమీద దత్తాత్రేయస్వామి చిత్రపటాన్ని, శ్రీ గురుచరిత్ర గ్రంథాన్ని పెట్టాలి. వాటిమీద దీపాన్ని నూటపన్నెండు ప్రదక్షిణలు అయ్యేవరకూ ఉండేలా నూనెపోసి అమర్చాలి. అప్పుడు –

**నమస్తే యోగిరాజేన్ద్ర దత్తాత్రేయ దయానిధే ।**

**స్మృతి దేమి మాం రక్ష, భక్తితే దేహిమే దృఢాం ॥**

అనే శ్లోకాన్ని చదువుతూ ప్రదక్షిణ చేయాలి. 'యోగి రాజేంద్ర, దత్తాత్రేయ, ఓ దయానిధీ నీకు వందనాలు. నాకు మీమీద మనస్ఫూర్తి అయిన భక్తిని ప్రసాదించి నన్ను కరుణించు' అని దీని అర్థం.

మొదటి ప్రదక్షిణ అయిపోగానే ఓం వరదాయ నమః అని చెపుతూ, ఆ తర్వాత ప్రతి ప్రదక్షిణం చివర కార్తవీర్యాది రాజరాజ్య ప్రదాయ నమ, అనఘాయ నమః, విశ్వశ్లాఘాయ నమః, అమితాచారాయ నమః, దత్తాత్రేయాయ నమః, మునీశ్వరాయ నమః, పరాశక్తి పదాశ్లిష్టాయ నమ, యోగానందాయ నమః, సదోన్మదాయ నమః, సమస్త వైరి తేజోహృతే నమః, పరమామృత సాగరాయ నమః, అనసూయా గర్భరత్నాయ నమ, భోగమోక్ష సుఖప్రదాయ నమః, శ్రీ పాద శ్రీ వల్లభాయ నమః, శ్రీ నృసింహ సరస్వతిస్వామి సద్గురు పాదుకాభ్యాం నమః –

అని ఒక్కొక్క నామాన్ని జపించుకోవాలి.

# అధ్యాయము - 5

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

"మహర్షీ! భగవంతుడు ఈ కలియుగంలో కూడా అవతరించాడా? అలా జరిగితే దాని గురించి కూడా నాకు వినిపించండి!" అని నామధారకుడు వేడుకున్నాడు.

అతని కుతూహలానికి సంతోషపడ్తూ "నామధారకా! నిన్ను చూస్తుంటే నాకు సంతోషంగా ఉంది. నీవు శ్రీగురుని చరిత్రను ఇంత శ్రద్ధగా వింటూ, ఇంకా ఇంకా వినాలనే ఆసక్తి ఉండటం నీకెంత ప్రయోజనమో, ఆ కథలను చెప్పడం వల్ల నాకు కూడా అంతే ప్రయోజనం కలుగుతుంది. దీనికి కారణం నీకున్న శ్రీ గురువు కటాక్షమే కాని మరేమీ కాదు. ఇక ఆయన కథ చెప్తాను విను" అని -

భగవంతుడు ధర్మాన్ని, ధర్మాత్ములని రక్షించడానికి, దుష్టులను శిక్షించడానికి తన మాయాశక్తి వలన ఈ భూమిమీద అప్పుడప్పుడు అవతరిస్తుంటాడు. మనం ఇప్పుడున్న ఈ గంధర్వ పురానికి తూర్పు భాగంగా పవిత్ర గోదావరీ నదీ సమీపాన పిఠాపురం అనే గ్రామంలో శ్రీ గురువు అవతరించారు.

పిఠాపురంలో పుణ్యాత్ములైన అప్పలరాజు శర్మ, సుమతి అనే బ్రాహ్మణ దంపతులుండేవారు. వారు ఆపస్తంభ శాఖీయులు. దత్తాత్రేయుని భక్తులు. వారికి చాలామంది పిల్లలు పుట్టారు. కాని వారిలో ఇద్దరు మాత్రం బ్రతికి అందరూ చనిపోయారు. ఆ ఇద్దరు కూడా ఒకడు కుంటివాడు, ఇంకొకడు గుడ్డివాడు. ఆ తర్వాత కూడా పిల్లలు పుట్టి చనిపోయారు.

ఆ పుణ్యదంపతులు తమ ఇంటికి ఎవరు భిక్షకోసం వచ్చినా వారిని దత్తాత్రేయ రూపాలుగా భావించి, వారికి భిక్షను వేసేవారు. ఒకరోజు

# అధ్యాయము - 7

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

పూర్వం మిత్రసహుడను ఇక్ష్వాకు వంశరాజు వేద ధర్మమార్గంగా తన రాజ్యాన్ని పాలిస్తున్నాడు. అతను ఒకరోజు అడవికి వేటకు వెళ్ళి క్రూర జంతువులును వేటాడుతుండగా ఒకచోట భయంకరమైన రాక్షసుడు కనిపించగా అతని మీద బాణాలు వేశాడు. ఆ బాణాల ధాటికి అతడు ప్రాణాలు కోల్పోతూ తన తమ్ముడిని పిలిచి ఆ రాజుమీద ప్రతీకారం తీర్చుకోమని చెప్పి చనిపోయాడు.

ఆ రాక్షసుడు రాజుమీద పగ తీర్చుకోవడానికి అతి మామూలు మనిషి రూపంలో రాజుగారి వద్దచేరి ఆయనకు సేవ చేయసాగాడు.

ఒకరోజు రాజు తన పితృశ్రాద్ధానికి వశిష్టాది మహర్షులను భోక్తలుగా పిలిచాడు. ఆ రోజు రాక్షసుడు వంటలలో నరమాంసం కలిపి చేసాడు. ఈ సంగతి ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడ్డాడు.

భోజన సమయంలో వశిష్టమహర్షి ఈ విషయం తెలుసుకుని రాజుమీద కోపంతో “మహారాజా! నీవు మాకు భోజనంలో నిషిద్ధమైన నరమాంసం పెట్టావు. కనుక నీవు బ్రహ్మరాక్షసుడివై జన్మించు!” అని శాపమిచ్చాడు.

వశిష్ట మహర్షి తనను అకారణంగా శపించినందుకు కోపంతో ప్రతిశాపం ఇవ్వడానికి జలాన్ని తీసుకుని మంత్రించబోతుంటే అతని భార్య అడ్డుపడి వారించింది. మంత్రించిన జలాన్ని తన పాదాలమీద పోసుకుని, వశిష్ట మహర్షి శాప కారణంగా బ్రహ్మ రాక్షసుడై, కల్మషపాదుడుగా పేరు గడించాడు.

# అధ్యాయము - 18

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

"మహర్షీ! శ్రీ గురుని లీలల గురించి నాకు ఇంకా వినాలనుంది. వాటి గురించి చెప్పండి!" అని ప్రార్థించాడు నామధారకుడు.

యోగి పుంగవుడు ఇలా చెప్పసాగాడు "నామధారకా! అంతవరకు రహస్యంగా ఉన్న శ్రీ గురుని మహిమ వలన లోకానికి తెలిసిపోయింది. శ్రీ గురుడు తమ రహస్య జీవితం వదిలిపెట్టి, అక్కడి నుండి బయలుదేరి కృష్ణానదీ తీరాల్లోగల దివ్యక్షేత్రాల్లో స్నానమాచరిస్తూ కృష్ణ-పంచనదీ సంగమం వెళ్ళి అక్కడ ఒక పుష్కర కాలం ఉన్నారు.

ఆ పంచనదీ సంగమంలో శివ, భద్ర, భోగవతీ, కుంభీ, సరస్వతీ అనే పరమ పావనమైన పంచనదులు కృష్ణానదిలో సంగమిస్తాయి. అందుచేతనే ఈ నదీతీరం ప్రయాగ కన్నా మహా గొప్ప క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. (ఇదే నేటి నృసింహవాడి క్షేత్రం)

ఈ నదికి తూర్పుభాగంలో అమరపురం అనే గ్రామం నిరుపమాన శోభతో పుణ్యక్షేత్రమయింది. దీన్ని దక్షిణ ప్రయాగ అంటారు. అక్కడి అమరేశ్వరలింగం సాక్షాత్తూ కాశీ విశ్వనాథుడే. ఇక్కడ కల్పవృక్షం లాంటి ఉదుంబర వృక్షం ఉంది. ఇక్కడ వేణి నదితో కలసిన కృష్ణ దక్షిణవాహినియై పరమ పుణ్యాన్ని భక్తులకు ప్రసాదిస్తుంది. ఉదుంబర వృక్షం దగ్గర మనోహరమైన తీర్థాలెన్నో ఉన్నాయి. పాపనాశతీర్థం, కామ్యతీర్థం, వరదతీర్థం ఇవి అమరేశ్వరస్వామి వారికి అతి దగ్గరగా ఉండి వారిని నిత్యం సేవిస్తుంటాయి. అక్కడున్న శుక్రతీర్థం బ్రహ్మహత్యాది మహాపాపాలను కూడా పరిహరిస్తుంది.

# అధ్యాయము - 20

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

"మహర్షీ! శ్రీ గురుడు ఈ మేడిచెట్టు మీద నివశిస్తూ భక్తుల కోరికల్ని తీరుస్తున్నారని తెలిపారు గదా! దానికి నిదర్శనమైన అనుభవం ఎవరికైనా కలిగిందా? అటువంటి సంఘటన గురించి వివరించండి!" అని యోగి పుంగవుడికి నమస్కరిస్తూ అడిగాడు నామధారకుడు.

యోగి పుంగవుడు ఆనందంతో ఇలా చెప్పాడు. "నామధారకా! అలాంటి నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి. వాటిని చెప్పడం ఎవరితరమూగాదు! అయినా ఒక నిదర్శనం గురించి చెబుతాను. గంగాధరుడనేవాడు శిరోల అనే గ్రామంలో ఉండేవాడు. అతడు వేదశాస్త్ర పండితుడు, ఉదారుడు. అతని భార్య శాంతాదేవి మహాసాధ్వి. ఆమెకు అయిదుగురు కుమారులు జన్మించారు గానీ ఒక్కరూ దక్కలేదు. ఆమె ఈ గర్భశోకాన్ని భరించలేక ఎన్నో పుణ్యక్షేత్రాలు తిరిగింది. ఎన్నో వ్రతాలు, పూజలు చేసింది. ఎందరో దేవతలను కొలిచింది. అయినా ఆమె గర్భశోకం తీరలేదు.

చివరకు ఒక దైవజ్ఞున్ని నివారణోపాయాన్ని చెప్పమని కోరింది. ఆ దైవజ్ఞుడు "అమ్మా! నీ గర్భశోకానికి కారణం పూర్వజన్మలో నీవు చేసిన పాపమే! గర్భపాతం చేసినా, పరుల ధనం అపహరించినా, తర్వాత జన్మలో పుట్టిన సంతానం అంతా చనిపోతారు. నీవు పూర్వజన్మలో వందరూపాయిలు ఒక బ్రాహ్మణుని దగ్గర అప్పుగా తీసుకున్నావు. అతడు వాటికోసం నీ ఇంటిచుట్టూ తిరిగినా ఇవ్వలేదు.

అతడు ఆ దిగులుతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఆ బ్రాహ్మణుడు ఆత్మహత్య చేసుకోవడం వల్ల ఎవరూ అతనికి అంత్యక్రియలు,

# అధ్యాయము - 25

**ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః**

శ్రీ గురుడు చేసిన ఇంకొన్ని దివ్యలీలలను తనకు చెప్పమని వేడుకున్న నామధారకుడికి యోగిపుంగవుడు ఇలా చెప్పడం ప్రారంభించాడు.

"ఒక మహమ్మదీయుడు వైధూర్య నగరాన్ని పరిపాలిస్తుండేవాడు. అతనికి హిందూమతమంటే అసలు పడేది కాదు. అతడు తన రాజ్యంలో వున్న వేదపండితులను అందర్నీ తన దగ్గరకు రమ్మనమని వారితో వేద పఠనాన్ని చేయించి, వాటి అర్థాల్ని వివరించి చెప్పమని హింసించేవాడు.

అలా ఎవరయినా అంగీకరించకుంటే వారికి డబ్బాశ చూపించి లొంగదీసుకునేవాడు. అయినా కొందరు పండితులు హిందూమతాన్ని నమ్ముకుని ఆయన్ని తిరస్కరించి అలా చేయడం తమకు చేతగాదని చెప్పేవారు. కొందరు డబ్బుకు ఆశపడి అతని దగ్గరకు వెళ్ళి వైదిక ధర్మాలకు విరుద్ధంగా వేదాలకు అర్థాలు చెప్పేవారు.

ఇలా హిందూమతమంటే ద్వేషించే మహమ్మదీయుని పాలనలో హిందువులు పడరానిపాట్లు, పడరాని కష్టాలు పడుతుండేవారు.

ఇలా ఉండగా ఒకరోజు ఇతని ప్రవృత్తి బాగా తెలుసుకున్న ఇద్దరు ఉత్తరాదివాళ్ళు మహమ్మదీయరాజు దగ్గరకు వచ్చి "మహారాజా! మేము సకల శాస్త్రాలలో, వేదాలు చదవడంలో, నాలుగు వేదాల్ని మేము క్రింద నుండి పైకి, పై నుండి క్రిందకు చెప్పగల ప్రతిభాశాలులం. మీ రాజ్యంలో మాతో పోటీపడి గెలవగల వారిని పిలిపించండి. మా ప్రతిభను చూపిస్తాం" అని అన్నారు.

హిందూమతాన్ని అవహేళన చేయడానికి మంచి అవకాశం దొరికిందని ఆనందపడుతూ, ఆ రాజు నగరంలోని వేదపండితులందర్నీ

# అధ్యాయము - 31

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

యోగిపుంగవుడు తర్వాత జరిగింది ఇలా చెప్పసాగాడు "నామధారకా! ఆ సిద్ధపురుషుడు సుందరితో "అమ్మా! నీకు స్త్రీలు పాటించవలసిన ధర్మాన్ని ఉపదేశిస్తాను విను. పరమపవిత్రమైన కాశీ నగరంలో అగస్త్య మహర్షి, ఆయన భార్య లోపాముద్ర నివసించేవారు.

ఆ మహర్షి తపస్సుకు, ఆమె పాతివ్రత్యానికి మెచ్చిన వింధ్యాచల పర్వతం వారికి నీడనిచ్చే గొడుగులా నిలిచి ఉండేవాడు. ఇలా ఉండగా ఒకనాడు నారదుడు త్రిలోక సంచారం చేస్తూ వింధ్యాచలుడి దగ్గరకు వచ్చాడు. నారదుడు వింధ్యుడితో "ఓ వింధ్యాచలమా! ఈ భూమిమీద ఉన్న పర్వతాలలోకెల్లా నీవే చాలా గొప్పవాడివి. అయినా నీవు మేరువు పర్వతంలో సమానంగా లేవు. అది నాకు బాధగా ఉంది" అని అన్నాడు.

ఆ మాటలకు పౌరుషంతో వింధ్యుడు మేరుపర్వతం కన్నా పెద్దగా ఉండాలని పెరిగిపోసాగాడు. అందుచే ఆ పర్వతానికి దక్షిణంగా ఉన్నదంతా గాఢాంధకారమై పోయింది. సూర్యచంద్రుల రాకపోకల స్తంభించాయి. నిత్యకర్మాచరణమంతా తారుమారయింది.

అప్పుడు మహర్షులందరూ ఈ విషయమై ఇంద్రునికి చెప్పి ఈ విపత్తునుండి బ్రహ్మదేవునికి చెప్పి మమ్మల్ని రక్షించమని వేడుకున్నారు.

బ్రహ్మదేవుడు ఇంద్రునితో "కాశీ నగరంలో ఉన్న అగస్త్య మహర్షిని ప్రార్థించి, ఆయన దక్షిణం వైపు వెళ్ళేలా చేయి" అని చెప్పాడు.

దేవేంద్రుడు దేవతలతో వెళ్ళాడు. ముందుగా బృహస్పతి మహాపతివ్రతా శిరోమణి లోపాముద్రను ఎంతగానో కీర్తించాడు. అంత మహిమ ఆమెకు రావడానికి కారణమైన పాతివ్రత్య ధర్మాలను ఇలా

# అధ్యాయము - 40

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

యోగిపుంగవుడు శ్రీ గురులీలల గురించి ఇంకా ఇలా చెప్పసాగాడు. "ఒకనాడు నరహరిశర్మ అనే కుష్ఠురోగి గంధర్వ పురానికి వచ్చాడు. అతడు శ్రీ గురుని దర్శించుకుని నమస్కారం చేస్తూ ఇలా చెపుతున్నాడు. "స్వామీ! మీరు సాక్షాత్తూ పరమశివుని స్వరూపులని, మిమ్మల్ని ఆశ్రయించి ఆశీస్సులుపొందాలని వచ్చాను. నా జన్మ అతి నికృష్టమైంది. నాకు కుష్ఠువ్యాధి రావడం వలన నా ముఖాన్ని ఎవరూ చూడకుండా నన్ను తిడుతున్నారు. కొంతమంది కొట్టి తరుముతున్నారు.

నేను వేదాలను అభ్యసించినా ఈ రోగంవల్ల ఎవరూ నన్ను భోజనానికి పిలవకున్నారు. అందరూ అసహ్యం చూపుతుంటే బ్రతికేకన్నా మరణించడమే మంచిదనిపిస్తుంది. నేను చేసిన పాపాలే నన్ను కట్టి కుదుపుతున్నాయి. ఈ బాధల్ని భరించలేను.

ఎన్నో వ్రతాలు, దానాలు, తీర్థయాత్రలు చేసాను. కాని అవన్నీ ఎందుకూ కొరగాలేదు. ఆఖరుకు మీరే దిక్కని తలచి వచ్చాను. నామీద మీరు కటాక్షం చూపకుంటే తమ పాదాలచెంత అంతిమశ్వాస విడుస్తాను" అని విలపిస్తూ శ్రీ గురునికి సాష్టాంగ నమస్కారం చేసాడు.

అతన్ని దయతలచిన శ్రీ గురుడు "బ్రాహ్మణోత్తమా! నువ్వు చేసిన పాపాలే దీనికి కారణం. ఇది పోవడానికి ఒక ఉపాయం చెబుతాను. దానివల్ల నీకు దివ్యశరీరం లభిస్తుంది" అని అన్నారు.

ఆ సమయంలో ఒక వ్యక్తి ఆ దారిన ఎండుకట్టెల మోపుని తీసుకుని వెళుతున్నాడు. ఆ కట్టెలలో మేడిచెట్టు పుల్లలు కూడా ఉన్నాయి. ఆ చెట్టు కొద్దికాలం క్రిందట ఎండి మోడయింది. వాటిలోని మేడిచెట్టుకొమ్మను

# అధ్యాయము - 41

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

అప్పుడు నామధారకుడు "మహర్షీ! అన్ని ధర్మాలతో నిండిన శ్రీ గురుచరిత్ర వింటుంటే అజ్ఞానమనే గాఢనిద్రలో మునిగివున్న నన్ను ఈ చరిత్ర వినిపించి మేల్కొలిపినట్లుగా ఉంది.

శ్రీగురువంతటి అవతారామూర్తి సాన్నిధ్యం పొందిన సిద్ధయోగులు మీరు. నేను చేసుకున్న పుణ్యంవల్ల మీ దర్శనం నాకు కలిగింది. మా పూర్వీకులు శ్రీగురు సేవకులెలా అయ్యారో నాకు తెలుసుకోవాలని ఆశగా ఉంది. దయచేసి చెప్పండి" అని అన్నాడు.

యోగి పుంగవుడు ఇలా చెప్పాడు "నామధారకా! ఒకప్పుడు శ్రీగురుడు తీర్థయాత్రలు చేస్తూ, గోదావరీ నదీ తీరానున్న బాసరక్షేత్రానికి వేంచేయు సమయంలో మీ పూర్వులైన సాయందేవుడు భక్తితో వారిని పూజించాడు. ఆ తర్వాతే శ్రీ గురుడు అనేక తీర్థాలను దర్శిస్తూ గంధర్వపురం చేరారు.

తర్వాత శ్రీగురుని కీర్తి నలుదిశలా వ్యాపించింది. ఎందరెందరో వారిసేవలో సర్వాభీష్టాలు తీర్చుకుంటున్నారన్న విషయం సాయందేవునికి తెలిసింది. ఒకరోజు అతడు శ్రీగురుని దర్శనార్థం గంధర్వపురానికి వచ్చాడు.

అక్కడతను శ్రీగురుని దర్శించగానే అతిశయించిన భక్తి విశ్వాసాలతో సాష్టాంగ నమస్కారం చేస్తూ ఆనందభాష్పాలు రాలాయి. శ్రీగురుని పాదాలను తుడిచి, గద్గద కంఠంతో "మహాత్మా! పరంజ్యోతీ! పాదయుగళా! నరసింహ సరస్వతీ! మీరు త్రిమూర్తి స్వరూపులు. మీ పాదాలు పవిత్రతీర్థాల కన్నామిన్న. మా పితృదేవతలు కూడా తమ దర్శనం వలన ధన్యులయ్యారు!" అని ప్రార్థన చేసాడు.

# అధ్యాయము - 44

**ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః**

యోగి పుంగవునికి నామధారకుడు నమస్కరిస్తూ – "మహర్షీ! శ్రీగురుని లీల ఇంకొకటి వివరించి చెప్పండి" అని కోరాడు.

యోగి పుంగవుడు ఇలా చెప్పాడు "తంతుకుడు అనే సాలెవాడు శ్రీగురుని సేవిస్తుండేవాడు. అతడు ప్రతిరోజూ తన ఇంటిపనులు ముగించిన తర్వాత మఠానికి వచ్చి, వాకిలి ఊడ్చి, నీళ్ళు చల్లి, ముగ్గులు పెట్టి, ఆ తరువాత దూరంనుండే శ్రీగురునికి నమస్కారం చేసి వెళ్ళిపోయేవాడు.

ఒక మహాశివరాత్రి పండుగరోజు అతని బంధువులందరూ శ్రీశైలం వెళుతూ అతన్ని రమ్మన్నారు.

అప్పుడు తంతుకుడు "శ్రీశైలం వెళ్ళడం ఎందుకు? ఈ మఠానికి మించిన శ్రీశైలం లేదు. శ్రీగురుని మించిన మల్లిఖార్జున స్వామి లేరు! నేను మఠాన్ని, ఆయన్ని వదిలి ఎక్కడికీ రాను!" అని అన్నాడు.

వారందరూ వీడొక మూర్ఖుడు, వీడితో మనకేం పని? అని అనుకుని, వారంతా శ్రీశైలానికి బయలుదేరారు. అతడు వాళ్ళను ఊరి చివరివరకూ సాగనంపాడు. ఆ తర్వాత గురుసేవ చేయడానికి మఠానికి చేరుకున్నాడు. శ్రీగురుడు అతని పిలిచి "నాయనా! మీ వారందరూ శ్రీశైల యాత్రకు వెళ్ళారు గదా! నీవెందుకు వెళ్ళకుండా ఉండిపోయావు?" అని అడిగారు.

అప్పుడు తంతుకుడు రెండు చేతులు కట్టుకుని "స్వామీ! మా వారంతా తెలివిలేనివారై శ్రీశైలంలో ఉన్న ఒక రాతిని పూజించడానికి వెళ్ళారు. మీరిక్కడ సాక్షాత్తూ శ్రీశైల మల్లిఖార్జున స్వామివారే కదా! మీ పాదాలే దివ్యక్షేత్రం" అని ఆయన పాదాలకు నమస్కరించి, తన నిత్య కార్యక్రమానికి వెళ్ళిపోయాడు.

# అధ్యాయము - 51

ఓం గణేశాయ నమః ఓం సరస్వత్యై నమః ఓం గురుభ్యో నమః

తిరిగి యోగిపుంగవుడు ఇలా చెప్పసాగాడు "నామధారకా! శ్రీ గురుడు కొంతకాలం గంధర్వపురంలోనే ఉన్నారు. అది ఈశ్వరనామ సంవత్సరం బృహస్పతి సింహరాశిలో ఉన్నాడు. ఆయన భక్తులందరితో తాము శ్రీశైల యాత్రకు వెళుతున్నానని చెప్పారు. అపుడు అందరూ కన్నీరుపెడుతూ శ్రీ గురుని పాదాలకు సాష్టాంగ నమస్కారాలు చేసారు.

శ్రీ గురుడు వారి భక్తికి సంతోషపడి "నాయనలారా! మీకందరకూ మాపై ఇంత భక్తి కలిగుంటే మిమ్మల్ని విడిచినేను మాత్రం ఎక్కడకు వెళ్ళగలను? ఈ సంగమంలో స్నానమాచరిస్తూ గ్రామంలో భిక్ష స్వీకరిస్తూ ఇక్కడే గుప్తంగా ఉంటాము. సామాన్యుల దృష్టిలో మాత్రమే శ్రీశైలం వెళ్ళినట్లు, ఇక్కడ లేనట్లుగా కనిపిస్తాము. ఇక్కడ ప్రతిష్టిస్తున్న మా పాదుకల రూపంలో ఇక్కడే ఉంటాము.

మీరందరూ సంగమంలో స్నానంచేసి సాక్షాత్తూ కల్పవృక్షమైన ఈ రావిచెట్టుకు ప్రదక్షిణలు చేసి, మీ అనర్థాలను తొలగించుకోండి. ఇక్కడ పాదుకార్చన చేసినవారికి సర్వభ్రమలూ తొలగిపోతాయి. మూడుపూటలా మా పాదుకలను పూజించి, నీరాజనమిచ్చి, నిర్మల హృదయంతో మమ్మల్ని పూజించే వారు కోరిన కోర్కెలన్నీ సిద్ధిస్తాయి" అని శ్రీ గురుడు తమ పాదుకలను మఠంలోనే విడిచిపెట్టారు.

ఆయన మఠం బయటకు వచ్చి సాయందేవుని, నందిశర్మనూ, నరహరి కలినీ తీసుకుని శ్రీశైలానికి బయలుదేరారు. కొందరు శిష్యులు గంధర్వపురంలోనే ఉండిపోయారు. శ్రీ గురుని దగ్గర సన్యాస దీక్ష తీసుకున్న కృష్ణసరస్వతి, ఉపేంద్ర సరస్వతి, బాలసరస్వతి, మాధవ సరస్వతి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Guru+Charitra+Saraswati+Publication**

* * *